# క్రైస్తవుడు- ప్రభుత్వము

## (5:12-42)

మనగత పాఠంలో, 5:12-42లో అపొస్తలులు ఎదుర్కొన్న రెండవ హింసను చదివాం. దాన్ని చదివిన వారికి అపొస్తలులు ఎదుర్కొన్న సవ్వాలునుగూర్చి అర్థమౌ తుంది. గతంలో వారు బెదిరించబడ్డారు, యేసు నామమునుబట్టి ప్రకటింప కూడదని ఆజ్ఞాపింపబడ్డారు. కొందరు బంధింపబడి, దెబ్బలు తిన్నారు; కొందరైతే తమ విశ్వాసంకొరకు చనిపోయారు. ఇలాటివారికి, దేవునికి లోబడాలా? లేక మనుష్యులకు లోబడాలా? అనే సంగతి బహుతేటగా తెలుసు. మనలో ఎక్కువమందికి, సంగతులు అంత తేటగా ఉండలేదేమో. ''ప్రభుత్వ అధికారాలకు ఉండవలసిన సంబంధాలు ఎలాటివై యుండాలో చదవడం ఉపయుక్తంగా ఉంటుంది'' (రోమా 13:1).

### ప్రాథమిక చట్టం: దేశీయ చట్టాలకు లోబడియుండు

మన పతనంలో మూడు ప్రాథమిక సూత్రాలను స్థాపించాం. వాటిని తిరిగి ఆలోచించి, పెంచి, వర్తింపజేద్దాం. మొదటి సూత్ర మేమంటే, మనం నివసించే దేశానికి సంబంధించిన చట్టాలకు లోబడియుండాలి. లోకమంతటిలో ఉన్న సమస్య-అధికారాన్ని గౌరవించకపోవడం. పాతనిబంధన కాలంలో ''ప్రతివాడును తన తన ఇష్టాను సారముగా ప్రవర్తించుచు వచ్చెను'' (న్యాయాధి. 21:25). అక్రమం ఏలుబడి చేసింది.

ప్రభుత్వం ఎల్లవేళలా మంచిదనిగాని, సరియైనదనిగాని అయ్యుండటంవలన మనం దానికి లోబడియుండటం కాదు. పేతురు, పౌలులు మాట్లాడింది- నీరోచే పాలింపబడిన రోమా ప్రభుత్వం మనం వాటితో ఏకీభవిస్తాం గనుక, లేదా అవి అర్థ సహితంగా ఉంటాయి గనుక దేశచట్టాలకు లోబడతాం; పైగా మనం ఈ చట్టాలకు లోబడడం దేవుని చిత్తం. పౌర ప్రభుత్వాలు దేవునివలన కలిగినవని పౌలు అన్నాడు. పౌర అధికారులు దేవుని సేవకులుగా పనికలిగి యున్నారని తెలుపబడింది (రోమా 13:1, 4). ''ప్రభువునుబట్టి మీరు వారికి లోబడియుండు''డని ... అది దేవుని చిత్తమని పేతురు తెలిపాడు (1పేతురు 2:13, 15).

## ప్రాథమిక మినహాయింపు:

## దేశచట్టం దేవుని చట్టాన్ని అతిక్రమించినప్పుడు

మానవ చట్టం నేరుగా దేవుని చట్టంతో పోరాడుతున్నప్పుడు, మినహాయింపు జరుగుతుందనేది రెండవ సూత్రం. అపొ. 4, 5 అధ్యాయాల్లో పోరాటం తేటగా ఉంది: ''యేసు నామమునుబట్టి ప్రకటించవద్దు'' అని మనుష్యులన్నారు. ''యేసు నామమునుబట్టి ప్రకటించండి'' అని దేవుడు ఆదేశించారు. పాతనిబంధనలో, ''మగ బిడ్డలను చంపివేయుడి'' అని ఫరో అన్నాడు (నిర్గమ. 1:15-22), ''నరహత్య చేయవద్దని'' దేవుడు ఆజ్ఞాపించారు.[1] ఈ మధ్యకాలంలో- ''దేవుని ఆరాధించడానికి కూడవద్దని'' మనుష్యులు ఆజ్ఞాపించారు. అయితే, ''కొందరు మానుకొనుచున్నట్టు మీరు సమాజముగా కూడుట మానక'' అని దేవుడు అన్నారు (హెబ్రీ. 10:25). నీ ''పొరుగువానికి బైబిలు ఉపదేశింపవద్దని'' మనుష్యులన్నారు. ''సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి'' అని దేవుడన్నారు (మార్కు 16:15) ఇలా పోరాటం తేటగా ఉన్నప్పుడు, దేవుని చిత్తానికి కట్టుబడియుండాలి, అందులో గత్యంతరంలేదు. ''మేలైనదేది? ప్రజామోదమయ్యిందేది?'' లేక ''క్షేమకర మయ్యిందేది?'' అని అడుగ వీలు లేదు. ''సరియైన దేది?'' అని అడిగి - ఆ ప్రకారం నడుచుకోవాలి.

అమెరికాలో అనేక విశ్వాసాలు ''రాజకీయంగా సరియైనవికావు''- కొన్నిసార్లు, ఇతరులకు అభ్యంతరం కలిగించకూడదని, ఆయా పంథాల్లో పోతాం. రాజకీయంగా సరికానివి- బైబిలు ప్రకారం సరికావనడానికి వీలులేదు.[2] ఉదాహరణకు, పురుష సంయోగులను దోషులనడం ''రాజకీయంగా తప్పు,'' అయితే పురుషసంయోగం దేవుని దృష్టికి అసహ్యమని బైబిలు బోధిస్తుంది (లేవీయ. 18:22; 20:13; 1కొరింథీ. 6:9,18). దేవుని సంకల్పమంతా బోధించేటప్పుడు, పురుషసంయోగాన్ని ఎత్తిచూపి, ఆత్మలను నాశనంచేసే శరీరకార్యంగా దాన్ని ఖండించడానికి వెనుకాడకూడదు (గలతీ. 5:19-21). పురుష సంయోగులనందరిని మారుమనస్సు పొంది, తమ జీవిత విధానాలను మార్చుకోవాలని చెప్పవలసియుంది.[3] రాజకీయంగా ఏది సరియై నది? అనేది మన ప్రశ్న అయ్యుండ కూడదు; కాని బైబిలు బోధించింది ఏది? - అనేది మన ప్రశ్నయైయుండాలి.

ఇతర విషయాలలో, వ్యక్తిగతమైన మనస్సాక్షికి జోక్యం ఉంటుంది. కొన్ని పనులు రైటు, కొన్ని పనులు తప్పు అని చెప్పడానికి స్వభావసిద్ధంగా దేవుడు అంతరంగలో నిలిపిన భావనే మనస్సాక్షి.[4] స్వభావసిద్ధంగానే కొన్ని పనులు ''తప్పు'' అని మనస్సాక్షి తెలుపుతుంది. తక్కిన విషయాలలో మనస్సాక్షికి తర్బీదు అవసరమౌతుంది. ఆయా సందర్భాల్లో, వివాదంతో కూడిన విషయాలు వచ్చినప్పుడు, ''యెహోవా సెలవిచ్చున దేమనగా'' అనే సందేశం లేదన్నమాట. అలాటి విషయాల్లో, ప్రతి క్రైస్తవుడు ఆ

విషయాన్ని లేఖనాల వెలుగులో బహు జాగ్రత్తగా చదివి, ''ప్రతివాడు తన మట్టుకు తానే తన మనస్సులో రూఢిపరచుకొనవలెను'' (రోమా. 14:5). ఆ మీదట తాను ఒప్పింపబడిన వాటి విషయంలో క్రమంగా నడుచుకోవాలి.[5] గనుక ''ఉన్న అధికారాల''కు మనస్సాక్షి పూర్వకంగా ''యిది'' లేక ''అది'' చేయలేను అనేది, లేక - ''ఇది'' లేక ''అది'' చేస్తే నా మనస్సాక్షిని త్రోసివేసి నట్లౌతుందని- క్రైస్తవులకు అవసరమైనట్లు కనుగొన్నారు.[6]

పౌర అధికారాలకు వ్యతిరేకంగా వెళ్లడం దేవుని యెదుట తీవ్రమైన సంగతి గనుక ''నీకు యిష్టంకానిది'' ఏదో, ''దేవునికి యిష్టం కానిది'' ఏదో- అనే వ్యత్యాసాన్ని జాగ్రత్తగా వేరుచేసి చూడు. నీ దృష్టికి ఒక చట్టం యిష్టంగా లేకపోతే, నీ గర్వాన్ని మింగివేసి, మొండి తనాన్ని మానుకొని, బుద్ధిపూర్వకంగా లోబడు అయినా, ఒకవేళ నీ పూర్ణహృదయంతో ఫలాని చట్టం దైవ నియమానికి విరుద్ధమని నీవు ఒప్పింపబడితే మాత్రం, నీ స్థలంలో నీవు దృఢంగా నిలిచి, దాని పరియవసానాన్ని అనుభవించడానికి సిద్ధంగా ఉండు. ''మనుష్యులకు కాదు మేము దేవునికే లోబడవలెను గదా?'' అన్న పేతురు, మిగిలిన అపొస్తలుల మాటలు నీ హృదయంలో వ్రాసికో (5:29). ''అలా చేయడం మంచిది'' అని కాదు, అలా మనం చేయాలి. చెరసాలలో వారు బెదిరింపబడి నప్పుడు, ''మేము దేవునికి లోబడాలని'' వారు బదులిచ్చారు. కొట్టి భయపెట్టి నప్పుడు, ''మేము దేవునికి లోబడాలి'' అని సమాధానమిచ్చారు. చంపుతామని బెదిరించినప్పుడు, ''మేము దేవునికి లోబడాలని'' వారు ప్రత్యుత్తరమిచ్చారు.

## ప్రాథమిక సూత్రం: అన్నివేళల, అధికారాన్ని గౌరవించు

మూడవ సూత్రం చాల ప్రాథమికమైనదిగాను, బహు కష్టతర మయ్యిందిగాను ఉంది అన్ని వేళల (ఒక ప్రత్యేకమైన చట్టానికి మనస్సాక్షిని బట్టి లోబడకయున్నప్పుడు సహితం), పౌర అధికారాలను గౌరవించు. నాల్గవ అధ్యాయంలో పేతురు, యోహానులు సభ యెదుట నిలబడినప్పుడు, గౌరవించి నిలిచారు. 5వ అధ్యాయంలో వారిని బంధించడానికి అధికారులు వచ్చినప్పుడు, పేతురును మిగిలిన అపొస్తలులును వారిని ప్రతిఘటించలేదు; గౌరవంగానే ఉన్నారు. పేతురు - ''రాజును సన్మానించు'' మని సవ్వాలు చేశాడు (1పేతురు 2:17)! అంటే, ప్రభుత్వపరంగా మన వైఖరి యంతాకూడా, (మనస్సాక్షిని బట్టి లోబడకుండే విషయంలో తప్ప) మనం గౌరవించుదాం, మర్యాదగా ఉందాం, బుద్ధిపూర్వ కంగా లోబడి యుందాం! అనే ఉండాలి! మంచి మనస్సాక్షితో ఏ చట్టానికైన మనం లోబడలేకపోయినట్టయితే, ''మేము తిరిగుబాటు చేయగోరి కాదు, మా దేవునికి విధేయులమైయుండ గోరినందున'' - దీనికి లోబడలేమని తేటగా వివరించబోదాం.

అమెరికాలో ''గర్భాలు తీసివేసే'' విషయంలో వివాదముంది.[7] గర్భాలు తీసివేసే పద్ధతి దేవుని చిత్తానికి విరోధమని పూర్ణ హృదయంతో నేను విశ్వసిస్తాను. అదే సమయంలో "The Right to Life" ఉధ్యమంవారు జరిగించే పిచ్చి చేష్టలకు నేను భయపడతాను. ("abortions'') గర్భాలు తీసివేసే దానిపై ప్రత్యేకంగా చదివిన డాక్టరును చంపిన వాని విషయం వార్తల్లో వచ్చింది. ఇంకొకడు (abortions) గర్భాలు తీసివేసే వైద్యశాలల్లో ప్రవేశించి, విచక్షణ లేకుండ ఎవరినంటే వారిని చంపివేశాడు. ఆ వ్యక్తులు, తాము చేస్తున్నది దేవుని చిత్తమని నమ్మియుండవచ్చు, కాని నిజానికి-ఎబోర్షన్ వ్యతిరేకతకు వారు తీరని నష్టాన్ని కలుగ జేశారు. ''ఎబోర్షన్'' నిర్మూలానికి, మంచి మార్గాలు, చెడ్డ మార్గాలుకూడా ఉన్నాయి.[8] అయితే వారు తప్పు మార్గాన్ని ఎన్ను కొన్నారు. దానికి ప్రతిఫలంగా, అనేకుల మనస్సులో ''ఎబోర్షన్‌కు'' వ్యతిరేకంగా ఉండడం వాస్తవాలకు దూరంగా ఉండడమేనని పడిపోయింది.

దేవుని అనుసరిస్తున్నామని చెప్పుకొనే అనేకులు- క్రమశిక్షణలేని, సూత్రాలులేని అసంతృప్తులే! వారు అధికారులను ఎదిరిస్తారు, ఆస్తిని నాశనం చేస్తారు, తిరుగు బాటును ప్రోత్సాహించుతారు. ప్రభుత్వం దానికి ప్రతిగా చర్య తీసికొన్నప్పుడు, హతసాక్షులమని చెప్పుకొంటారు. దీనికి విరుద్ధంగా పౌలు తీతుకు యిలా వ్రాశాడు:

> అధిపతులకును అధికారులకును లోబడి విధేయులుగా ఉండ వలెననియు, ప్రతి సత్కార్యము చేయుటకు సిద్ధపడియుండ వలెననియు, మనుష్యులందరి యెడల సంపూర్ణమైన సాత్వికమును కనుపరచుచు, ఎవనిని దూషింపక, జగడమాడనివారును, శాంతులునై యుండవలెననియు వారికి (క్రేతులో ఉన్న క్రైస్తవులకు) జ్ఞాపకము చేయుము (తీతు 3:1-2).

బలమైన మహాసభ (సన్‌హెడ్రిన్) తో అపొస్తలులకున్న సంబంధాన్ని గూర్చి అపొస్తలులను గూర్చి తిరిగి ఆలోచించు. సభయెదుట వారు ధైర్యంగా నిలిచిన మాట వాస్తవమేగాని, వారు ద్వేషం కనుపరచలేదు. వారు ప్రకటింపవద్దని ఆజ్ఞాపించినప్పుడు వారిని పదవిలోనుండి దించడానికి అర్జీపెట్టలేదు సరిగదా, కనీసం వారికి వ్యతిరేకతా ప్రదర్శనను కూడా చేయలేదు.[9] లేదా వారు దేవాలయాన్ని తగల బెట్టడానికి ప్రయత్నించలేదు. వారు కేవలం (ప్రభువైన యేసును గూర్చి) ప్రకటిస్తూ, ఫలితాలను అనుభవించడానికి సిద్ధంగా ఉన్నారు.

మనం చర్చిస్తున్న ఈ సూత్రాలు విధేయతకు సంబంధించిన ప్రతి రంగంలో వర్తిస్తాయి. అధికారాలకు లోబడియుండమనడానికి క్రొత్తనిబంధనలో చెప్పవలసింది చాలా వుంది.[10] భార్యలారా మీ భర్తలకు లోబడియుండుడి (ఎఫెసీ. 5:22-24, కొలస్సీ. 3:18; 1పేతురు 3:1-6). పిల్లలారా, మీ తల్లిదండ్రులకు విధేయులై యుండుడి (ఎఫెసీ. 6:1-3; కొలస్సీ. 3:20).[11] దాసులారా, మీ యజమానులకు

లోబడియుండుడి (ఎఫెసీ. 6:5, 8; కొలస్సీ. 3:22-24). క్రైస్తవులు స్థానిక సంఘంలోని పెద్దలకు లోబడి యుండాలి (హెబ్రీ. 13:17). మనం ప్రతివిధమైన అధికారానికి లోబడియుండాలి అది ఒక పాఠశాలలోని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులకు సంబంధించిందైనా, లేక ఒక ఆఫీసరు, గుమస్తాలకు సంబంధించిం దైనా! (తీతు 3:1).

మనం చెప్పుకున్న అధికారాలన్నీ కూడా, దేవుని వాక్యానికి విరుద్ధంగా చేయమని చెప్పబడే అవకాశం లేకుండాపోలేదు. క్రైస్తవురాలైన భార్య, తన భర్తయొక్క భక్తిహీనమైన కార్యకలాపాల్లో పాలుపొందుమని చెప్పబడవచ్చు. క్రైస్తవేతరులైన తల్లిదండ్రులు క్రైస్తవ యువకుని, సంఘ సంబంధమైన కార్యాల్లో పాలుపొందవద్దని ఆజ్ఞాపించవచ్చు. కొన్ని చట్టబద్ధమైన కార్యాల విషయంలో చూచిచూడనట్టుగా పోకుంటే, ఉద్యోగంనుండి తీసివేస్తానని నియమించుకొన్న అధికారి - నియమింపబడిన క్రైస్తవునితో అనవచ్చు- ఇలాటి పరిస్థితులు ఏర్పడినప్పుడు ''మనుష్యులకు లోబడుటకంటె, దేవునికి లోబడ వలసియుంటుంది''.

తక్కిన సమయాల్లో క్రీస్తు పక్షంగా మనం నిలిచింది ప్రభావితం కావాలంటే, మనం బాధ్యతాయుతంగా లోబడియుండి తీరవలసిందే. క్రైస్తవ స్త్రీ- క్రైస్తవుడు కాని, తన భర్తను లక్ష్యపెట్టకుండా ఉంటూ, అతడు సినిమాకు రమ్మన్నప్పుడు, నేను గుడికిపోవాలంటే అది అంతగా అతని మీద ప్రభావాన్ని కనుపరచదు. అతన్ని వేదించ డానికే గుడికి వెళ్లాలని ఆమె కోరుతున్నట్టు అతడు భావిస్తాడు. క్రైస్తవ యువకుడు, క్రైస్తవులు కాని తల్లిదండ్రులకు తక్కిన సమయాల్లో లోబడక ఉన్నట్టయితే, వారి యిష్టానికి విరోధంగా అతడు గుడికిపోయే దాన్ని వారు కేవలం తిరుగుబాటుగానే భావిస్తారుగాని, మరో విధంగా భావించరు. అలాగే అన్ని విషయాల్లో .

ప్రభువు పక్షంగా మనం జనులను ఆకర్షించాలంటే, బయలు పరచబడిన దేవుని చిత్తానికి విరుద్ధమైన వాటి విషయంలో తప్ప, మిగిలిన విషయాలన్నిటిలో ఇష్టపూర్వ కంగా విధేయతను కనుపరచవలసి యుంటుంది!

## ముగింపు

ముగింపుగా, ''మనుష్యులకు లోబడుటకంటే, దేవునికి లోబడాలనే'' ఈ పాఠ్యసారాంశానికి తిరిగి రాగోరుతున్నాను (5:29).

సంఘంయొక్క ఆరంభదినాల్లో, క్రైస్తవులుగా తమమీద పెట్టబడిన ఒత్తిడిని గూర్చి కొందరు సభ్యులు టెర్టూలియన్ అనే నాయకునియొద్ద పిర్యాదు చేశారు. ''అధికారులతో మనంవెళ్లలేకపోతే, అంత మంచిగానైతే, మన ఉద్యోగాలు పోగొట్టు కొంటాం. అంత చెడ్డగానైతే మన ప్రాణాలు పోగొట్టుకుంటాం. దేవుడు తప్పక అది కోరడంలేదు. మనం, మన కుటుంబాలు బ్రదకాలి'' అని అతడు చెప్పాడు.

టెర్టూలియన్ ఆ తరువాత వారివైపు ఒక క్షణంసేపు చూచి-''మనం బ్రతకవలసిందేనా?'' అని అడిగాడట.

మన జీవితంలోనికి అనేకమైనవి ''తప్పక'' అనేవాటిని ప్రవేశపెట్టుకున్నాం. మనకు కొంతసొత్తు, సామాగ్రి ''తప్పక'' కావాలని; మనం జయం సాధించితీరాలని; మనం సంతోషంగా ఉండాలని; యింకా యిలాటి ఎన్నో ''తప్పక'' కావాలనుకున్నాం. వాస్తవంగా, మన జీవితంలో కొన్నే అత్యవసరమైనవి ఉన్నాయి వాటిలో ప్రధానమయ్యింది -''మనం దేవునికి లోబడాలి'' - అనేదే.

---

సూచనలు

[1]నిర్గమ. 20:13 పది ఆజ్ఞలు యివ్వకముందే-నరహత్య దేవుని చిత్తాన్ని వ్యతిరేకిస్తుందని చెప్పబడింది (ఆది. 4:8-15). [2]''ఏవిధం చేతనైనను కొందరిని రక్షింపవలెనని అందరికి అందరివంటివారై'' యుండడం బైబిలు సూత్రం (1కొరింథీ. 9:22). ఉదాహరణకు, **Spanish** భాషమాట్లాడేవారు **Hispanics** అని పిలవబడడానికి యిష్టపడతారు. మనం ఆ పదం ఉపయోగించాలి. [3]దీని విషయమే ప్రొద్దాక మాట్లాడమని చెప్పడం నా ఉద్దేశంకాదు; లేదా దాన్ని అలవాటుగా చేయాలని చెప్పడం కూడా నా ఉద్దేశంకాదు కాని, లైంగిక పాపాన్ని గూర్చి బోధించేటప్పుడు, పురుషసంయోగాన్ని దానిలో చేర్చడానికి వెనుకంజ వేయకూడదనే నా ఉద్దేశం. [4]మనస్సాక్షిని గూర్చి **Supplementary article**లో చూడు. [5]సొంతగా ఆలోచించే వాటి విషయంలో మనతో ఏకీభవించని సహోదరునికి తీర్పు తీర్చకూడదని రోమా14 తేటగా బోధిస్తుంది. (దేవుడు తన చిత్తాన్ని) తేటగా బోధించిన వాటి విషయంకాదు సుమీ. కేవలం అభిప్రాయాలకే యిది వర్తిస్తుందిగాని, విశ్వాస సంబంధమైన వాటికి ఈ స్వాతంత్ర్యం వర్తించదు. [6]యుద్ధానికి వెళ్లడం అనేది దీనికి ఉదాహరణగా ఉంది. కొందరు క్రైస్తవులు బుద్ధిపూర్వకంగా ఆక్షేపణ తెలిపారు. వీరు వైద్య సిబ్బందిలోనో, యుద్ధభూమికి వెళ్లని పనులనో కోరుకున్నారు. అయినా, ప్రభుత్వచట్టాన్ని నిరాకరించితే, పరియవసానాలు ఎదుర్కోవలసివస్తుంది. [7]వేరే దేశంలో వేరే సమస్య ఉండవచ్చు. ఆ దేశానికి సంబంధించిన సమస్యను యిక్కడ చర్చించవచ్చు. [8]విద్య, చట్టం, బదులైన యితర మార్గాలలో పరిష్కారం కనుగొనవచ్చు. [9]ప్రదర్శనలనేవి లేఖనాలకు అనుకూలమైనందున కాదు; ప్రాథాన్యతలకు వ్యతిరేకమైనవిగా ఉంటాయి. ప్రదర్శనలు (న్యాయమైనవి) చట్టబద్ధమైనవి, నాగరికమైనవైయున్నప్పుడు, ఒక వ్యక్తిగా క్రైస్తవుడు పాలుపొందవచ్చు. అయినా, అపొస్తలులు అలాటివేవీ తలపెట్టలేదు- అధికారులమీద ఒత్తిడి తెచ్చేదానికంటే, ఆత్మలను రక్షించడం, వారికి అతిప్రాముఖ్యంగా ఉన్నట్టు గోచరిస్తుంది. చెడ్డ నాయకత్వం ఉన్న దేశాలలోని జనులు పరలోకానికి వెళ్లవచ్చుగాని, క్రీస్తులేకుండ వారు పరలోకం వెళ్లరు. [10]లోబడియుండడమనే బైబిలు బోధ - ''అధికారాలకు లోబడే దానికంటే'' ఎక్కువైనదే (ఎఫెసీ. 5:12గమనించు), అయితే మన ప్రస్తుత అంశంలో అధికారాలకు లోబడియుండడాన్ని గూర్చి ఆలోచిస్తున్నాం. [11]ఈ లేఖన భాగాలు సాధారణంగా బానిస, తన యజమానికి లోబడే విషయాన్ని సూచిస్తున్నాయి. అయితే ఉద్యోగికి, నియమించుకొన్న అధికారికి వీటిని వర్తింపజేయవచ్చు.